ప్రగతి బాట

- సుందరంగా బందరువానిపేట బీటీ రోడ్డు
- రూ.29 లక్షలతో పనులు

గార:

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కొద్దికాలానికే పాడైపోయిన రహదారులకు వైఎస్సార్ సీపీ పాలనలో మోక్షం కలుగుతోంది. గార మండలంలోని కళింగపట్నం నుంచి కె.మత్స్యలేశం, బందరువానిపేట తీర ప్రాంత గ్రామాలతో పాటు బీచ్ వద్దకు వెళ్లేందుకు ఉన్న బీటీ రోడ్డు గతంలో గోతులమయంగా ఉండేది. రోడ్డుపై గుంతల్లో ప్రయాణించలేక వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా వర్షం పడినప్పుడు గోతుల్లో నీరు చేరి నరకయాతన అనుభవించారు. బీచ్ పనులు చూసేందుకు వచ్చిన మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టికి రోడ్డు విషయాన్ని మత్స్యకార నాయకులు తీసుకువెళ్లగా అంచనాలు రూపొందించి నిధులు విడుదల చేశారు. రూ.29 లక్షలతో పనులు ప్రారంభించి 15 రోజుల్లో కొత్త లేయర్ వేసి సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో మూడు పంచాయతీల ప్రజలు, పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





సుందరంగా బందరువానిపేట రోడ్డు



కళింగపట్నం- బందరువానిపేట రోడ్డుపై గుంతల్లో ఉన్న వర్షపునీరు(ఫైల్)

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ఎచ్చెర్ల: గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం తామాడ గ్రామంలోని రూ.40 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలు బాగుండాలన్నా, అక్కచెల్లెమ్మలు ఆర్థిక సాధికారత కొనసాగాలన్నా.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సేవలను జగనన్న అందించారన్నారు. గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలను వేసి వారికి కావాల్సిన అతికొద్ది మందికే మేలు చేశారని, ప్రస్తుతం ప్రభుత్వం అర్హులందరికీ పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తోందన్నారు. గత ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేశామన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ పాలిశెట్టి సూర్యరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు, ఎంపీడీఓ భాస్కరరావు పంచాయతీ రాజ్ డీఈ సీతంనాయుడు, జేఈ అప్పన్న, ఎంఈఓ త్రినాథరావు, మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

వెంకన్నకు ప్రత్యేక అలంకరణ


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్ : స్థానిక చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామిని పూలు, తులసిమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ మాధవి ఏర్పాట్లు చేశారు.

ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని మురపాక గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను వైఎస్సార్‌సీపీ నాయకులు బాలి శ్రీనివాసనాయుడు, తేనెల విద్యాసాగర్, పెయ్యిల లక్ష్మణరావు, హెచ్‌ఎం ప్రభాకర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం సుమారుగా రూ.17,500 విలువ చేసే ట్యాబ్, రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్‌ను అందించిందన్నారు.

దేవీ పీఠంలో ప్రత్యేక పూజలు


మహా మేరువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకూరయ్యపేటలోని దేవీ ఆశ్రమంలో గల రాజరాజేశ్వరి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన సప్తరుషి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వేద ప్రచార కార్యక్రమంలో భాగంగా దేవీ పీఠాన్ని సందర్శించారు. చతుర్వేద పండితులతో శ్రీచక్రాలకు, మహా మేరువుకు ప్రత్యేక పూజలు చేశారు.

పిల్లల మానసిక స్థితిని గుర్తించాలి


మాట్లాడుతున్న డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి సన్యాసినాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్ : చిన్నారుల కేసులను దర్యాప్తు చేసేటప్పుడు పిల్లల శారీరక, మానసిక, సాంఘిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. శనివారం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్యాలయంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఎన్జీవో సమన్వయంతో జువైనల్ జస్టిస్ యాక్ట్, మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్ అనే అంశాలపై పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంతో విభేదించే పిల్లల కేసులు డీల్ చేసేటప్పుడు వారి మానసిక స్థితిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ శాంతిశ్రీ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ జువైనల్ జస్టిస్ బోర్డ్ కందికట్ల రాణి, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఎన్జీవో జేసుదాస్, రిసోర్స్ పర్సన్, న్యాయవాది అన్నెపు భువనేశ్వర్, డాక్టర్ జోబి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సహస్ర కోలాట ప్రదర్శన


ఎన్టీఆర్ పురపాలక మైదానంలో ఏర్పాట్లు

శ్రీకాకుళం కల్చరల్: కళింగ వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం నగరంలో సహస్ర కోలాట ప్రదర్శన జరగనుంది. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించడమే లక్ష్యంగా ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే జిల్లాలోని తమ వర్గీయులను వాట్సాప్ ద్వారా ఒకే తాటిపై తీసుకువచ్చి కార్యక్రమ నిర్వహణను దిశా నిర్దేశం చేశారు. ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ 20నిమిషాల పాటు 12 పాటల మిక్సింగ్‌తో 1050 మంది మహిళలు కోలాటం ప్రదర్శన ఇవ్వనున్నట్లు కళింగ వైశ్య మహిళా సంఘం ప్రెసిడెంట్ మల్లా పద్మజ తెలిపారు.

సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని


మాట్లాడుతున్న ఎంపీపీ పిన్నింటి రజిని

రణస్థలం: పరిశ్రమలు, వ్యాపారం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా రణస్థలం మండలం దూసుకుపోతుందని ఎంపీపీ పిన్నింటి రజిని తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ లోఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాలతో రైతన్నలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఆయిల్‌పామ్ పంటపై రైతులు ఆసక్తి చూపాలన్నారు. ఇంటింటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ పథకం అభివృద్ధిలో భాగంగా మండలంలో 78 జల సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 9న డీ-వార్మింగ్ డేను విజయవంతం చేయాలన్నారు. బడిబయట పిల్లలు లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో రావడం లేదని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఎంపీపీ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, మండల ప్రత్యేక అహ్వానితుడు పిన్నింటి సాయికుమార్, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, ఏఓ వి.ధనుంజయరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నగరానికి చెందిన పలువురు కార్యకర్తలు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెదపాడులో శనివారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వీరందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో ఇంతవరకూ కొనసాగినప్పటికీ సంక్షేమ పథకాలు ఏవిధంగా అందాయో అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల తమకు అర్హతను బట్టే పథకాలు అందాయని, ఎక్కడా వివక్ష చూపలేదని మంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నక్క రామరాజు, యువజన విభాగం అధ్యక్షులు మెంటాడ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అధికారులకు అభినందనలు


కమిషనర్ అన్సారియాను కలిసిన హోటల్స్ అసోసియేషన్ సభ్యులు


సుడా వైస్ చైర్మన్ ఓబులేసును కలిసిన ఎల్‌టీపీలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)/శ్రీకాకుళం: శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తమీమ్ అన్సారియాను శనివారం శ్రీకాకుళం జిల్లా హోటల్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెట్ట నాగరాజు, శ్రీకాకుళం జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వినోద్, పూర్వపు జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, సుదర్శన్, టంకాల కృష్ణ, కెల్ల కిషోర్‌కుమార్, సతీష్, శ్రీను, కోరాడ రాజు, కట్టా భవాని శంకర్, మాధవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా, సుడా వైస్ చైర్మన్ ఓబులేసులను హారికా కన్‌స్ట్రక్షన్స్ అధినేత కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్, ఎల్‌టీపీ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సెక్రటరీ వి.శ్రీనివాసరావు, ట్రెజరర్ జి.శ్రీనివాసరావు, బి.సురేష్, రామ రవి, బి.రమేష్ కుమార్, శశికాంత్, బాకి సురేష్, డీఎస్.ఎన్.ఎస్ మూర్తి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి

రణస్థలం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలోనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందని బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఎన్.మధుకర్ తెలిపారు. బంటుపల్లి పంచాయతీ నడుకుదిటిపాలెంలో ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్‌చార్జి, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎన్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, కార్యదర్శి రెడ్డి పావని, ఎచ్చెర్ల నియోజకవర్గం సమన్వయకర్త ఎన్.రజిని, కో-కన్వీనర్ సంపతి రావు నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన


సూచనలిస్తున్న ఈఆర్‌ఓ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో 309 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. గత నెల 22న ప్రచురించిన ఓటర్ల జాబితాలో లోపాలు, పోలింగ్ కేంద్రాల సదుపాయాలు, వెబ్ కాస్టింగ్‌పై అవగాహన కల్పించారు. లావేరు, జి.సిగడాం తహసీల్దార్లు బి.రవికుమార్, పి.ఆదిలక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహశీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం రూరల్ మండల తహశీల్దార్‌గా బి.వి.రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన ఎస్.వెంకటరావు పెందుర్తికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త తహశీల్దార్‌ను రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల తహసీల్దార్‌గా వి.శ్యామ్‌కుమార్ నియమితులయ్యారు. విశాఖపట్నం నుంచి బదిలీపై వచ్చారు. శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ అనకాపల్లి జిల్లా వి.మాడుగులకు బదిలీ అయ్యారు.

బృందావనంలో అష్టమి వేడుకలు

గార: మండలంలోని జొన్నలపాడు కాలనీ సమీపంలో బృందావనంలో బహుళ అష్టమి సందర్భంగా శనివారం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌదరి దుర్గారావు దంపతులు తొలి పూజ చేయగా.. సాయంత్రం విశాఖపట్నం దుర్గాప్రసాద్ పండా బృందంచే ఆధ్యాత్మిక కచేరీ జరిగింది. యోగిత శార్వాణి, సింహాద్రి శ్రీనివాసరావు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ మాస్టర్ వారణాసి సందీప్, సతీష్, సురేందర్, చౌదరి శ్రీనివాస్‌లు భక్తిగీతాలు ఆలపించారు.

బీఎల్‌ఓల పనితీరు మెరుగుపడాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య. చిత్రంలో తహశీల్దార్ రాణి

శ్రీకాకుళం రూరల్: ఓటర్ల జాబితాకు సంబంధించి బీఎల్‌ఓల పనితీరు మెరుగుపడాలని శ్రీకాకుళం ఆర్‌డీఓ సీహెచ్ రంగయ్య అన్నారు. శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయంలో శనివారం బీఎల్‌వోలతో సమావేశమయ్యారు. మృతుల ఓట్లను తొలగించేందుకు ఛీప్ ఎలక్షన్ కమిషన్ అనుమతులతో పాటు డెత్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కొత్త ఓట్ల నమోదులో ఫొటో క్లారిటీగా ఉండాలన్నారు. తహశీల్దార్ బి.వి.రాణి మాట్లాడుతూ పనితీరు మెరుగుపడకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. అనంతరం తహశీల్దార్ రమణయ్య మృతికి మౌనం పాటించారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆరోగ్యవంతమైన అలవాట్లు పాటిస్తూ ప్రాణాంతకమైన క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదామని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు పిలుపునిచ్చారు. 'వరల్డ్ క్యాన్సర్ డే' సందర్భంగా కళాశాల సెమినార్ హాల్ వేదికగా జంతుశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ నివారణ కన్సల్టెంట్ డాక్టర్ వెంకటరమణ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, ఐ.హేమపద్మజ, డాక్టర్ వై.రవికుమార్, పి.యశస్విని, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపుపై హర్షం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

రణస్థలం: కొండములగాం పంచాయతీ ముక్తుంపురం రెవెన్యూ పరిధిలో అంబేడ్కర్ సామాజిక భవనం నిర్మించేందుకు ప్రభుత్వం 15 సెంట్లు కేటాయించడంపై దళిత సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దళిత సంఘ నాయకుడు దువ్వాన అప్పలసూరి (టీచర్) ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కు శనివారం సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత సంఘాలు ఎప్పటి నుంచో సామాజిక భవనం ఏర్పాటు కోసం చేస్తున్న ప్రయత్నం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నెరవేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమ్మసిగడాం సర్పంచ్ సింక అప్పారావు, నాయకులు నేతల కృష్ణ, దండాశి జాన్, యామల కృష్ణ, ప్రసాద్, లక్ష్మణ్, భూలోక, హరి తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి హ్యాపీనెస్ శిక్షణ తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 6 నుంచి 11 వరకు హ్యాపీనెస్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టీచర్ నంబాళ్ల కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. సుదర్శన క్రియలో భాగంగా ఒత్తిడి, టెన్షన్, మైగ్రేన్, నిద్రలేమి తొలిగి నూతనోత్తేజం కలుగుతుందన్నారు. వివరాలకు 9505677388 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సమాజాన్ని సంస్కరించేవి కళలు


సత్కారం పొందిన కళాకారులతో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం కల్చరల్: సమాజాన్ని సంస్కరించేవి కళలు, కళాకారులేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్‌లో రంగస్థల కళాకారుల నెలవారీ సాంస్కృతిక విభాగం 292వ నెల కార్యక్రమంలో భాగంగా శనివారం యువ కళావాహిని, హైదరాబాద్ సహకారంతో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు కళా పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకళావాహిని సంస్థ మారుమూలకు వచ్చి ఇక్కడి కళాకారులను సత్కరించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి మాట్లాడుతూ సమాఖ్యకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. యువకళావాహిని ప్రతినిధులు లంక లక్ష్మీనారాయణ, భాగి శివశంకరశాస్త్రి, ఎంఏ హమీద్‌లు మాట్లాడుతూ రానున్న రోజులలో తమ సంస్థ ద్వారా వందమంది జానపద కళాకారులకు రు.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జేసీఐ జోన్ చైర్మన్ పాలిశెట్టి మధుబాబు సమాఖ్యకు రూ.5వేలు విరాళం ప్రకటించారు. సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు ఎల్.రామలింగస్వామి, పన్నాల నర్సింహమూర్తి, రామచంద్రదేవ్, మండవిల్లి రవి, డాక్టర్ మాలతి, పొట్నూరు వేంకటరావు, పైడిసత్యవతి, కంచరాన అప్పారావు, రమణారావు, బిఏ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలు వీరే..

లలిత సంగీతంలో కళాప్రవీణ బందారు చిట్టిబాబు, గీతాలాపనలో గాయకుడు తర్రా ఆదినారాయణ, పౌరాణికంలో నటుడు అర్జంగి లింగమూర్తి, సాంఘిక నాటకంలో నటుడు పిరియా చలపతి, నృత్య దర్శకత్వంలో నాట్య ప్రవీణ డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు అక్కినేని పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అలాగే 2024 నంది నాటక పోటీల్లో ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన మెట్ట వెంకటరాజు, లీలాకృష్ణ, పలు నాటక పోటీల్లో ఇటీవల బహుమతులు గెలుచుకున్న కళాకారులను మంత్రి సన్మానించారు. అనంతరం నిర్వహించిన కొత్తపరిమళం నాటిక ఆద్యంతం అలరించింది. బొరివంక శార్వాణీ గ్రామణ గిరిజన సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటిక మూలకథ కాండ్రేగుల శ్రీనివాసరావు అందించగా, రచన కేకేఎల్ స్వామి కాగా.. బీఎంఎస్ పట్నాయక్ దర్శకత్వం వహించారు.


కొత్తపరిమళం నాటికలో ఓ సన్నివేశం